

గోదావరిఖని: నిరసన ర్యాలీలో పాల్గొన్న నాయకులు

# అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన ర్యాలీ

గోదావరిఖని, డిసెంబర్ 24: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును ఇటీవల అనుచితంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్‌షాను పదవిలో నుంచి తొలగించాలని మంగళవారం గోదావరిఖని పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన శాంతి ర్యాలీ తీశారు. స్థానిక ప్రధాన చౌరస్తా నుంచి నిరసన ర్యాలీ ప్రారంభమైంది. మార్కండయ కాలనీలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసిన నాయకులు, అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజనర్సయ్య, ఇన్‌చార్జిలు పేగ నరేశ్, మల్లేశ్, కార్యదర్శి నక్క తిరుపతి, కోశాధికారి పులిపాక బొందయ్య, మహిళా కన్వీనర్ కాంపెల్లి అనిత, నాయకులు, తదితరులు ఉన్నారు.

## సేఫ్టీ జీఎంకు సన్మానం

గోదావరిఖని, డిసెంబర్ 24: సింగరేణి సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ ఆయన సతీమణి లక్ష్మిని రామగుండం రీజియన్ జనరల్ మేనేజర్ల సతీమణులు మంగళవారం స్థానిక ఇల్లందు క్లబ్‌లో సన్మానించారు. ఆర్జీ-1 జీఎంగా విధులు నిర్వహించి సేఫ్టీ జీఎంగా ఇక్కడికి రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, సేఫ్టీ జీఎం గుప్తా, క్వాలిటీ జీఎం బైద్య, జనరల్ మేనేజర్లు సుధాకర్, వెంకటయ్య, సూర్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్ఓటు జీఎం గోపాల్‌సింగ్, చిలుక శ్రీనివాస్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు ఉన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

జ్యోతినగర్, డిసెంబర్ 24: ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో మంగళవారం 2 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్‌కిరణ్ తెలిపారు. దేవనేని సమ్మయ్య, రావుల రాజు బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకొని వారి వద్ద నుంచి టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని, బియ్యాన్ని పెద్దపల్లి ఎంఎల్ఎస్ పాయింట్‌కు అప్పగించి కేసు నమోదు చేశామన్నారు.

## అప్రమత్తంగా ఉండండి

అంతర్గాం, డిసెంబర్ 24: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వెంకటస్వామి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా ఫోన్‌చేసి ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దన్నారు. అపరిచితుల పంపే మెసేజ్‌లకు స్పందించవద్దన్నారు.

## సరుకుల పంపిణీ

మంథని, డిసెంబర్ 24: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పాస్టర్లను మంగళవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. స్థానిక సీయోను ప్రార్థన మందిరంలో అనుగ్రహ చారిట్రబుట్ ట్రస్టు ఆధ్వర్యంలో పాస్టర్లను నిత్యావసర సరుకులు అందజేశారు. ఇక్కడ పాస్టర్ వల్లూరి ప్రభాకర్, ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్థన మందిరం స్థానిక పాస్టర్ దూడ మహేశ్, పాస్టర్లు బిజీమెన్, సత్కీర్తి, మార్క్, సమూయేలు, అజ్మీరా దయరాజు, రాజేశ్ సంఘ పెద్దలు ఉన్నారు.

మంథని, డిసెంబర్ 24: స్థానిక గౌడ్ వీధిలో నిరుపేద కుటుంబానికి చెందిన మాచీడి రాజయ్యగౌడ్ (గుడ్డి రాజన్న) మంగళవారం మృతి చెందగా, బాధిత కుటుంబానికి స్థానికులు 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఇక్కడ పెండ్యాల రామ్‌కుమార్, మేడగోని రాజమౌళిగౌడ్, మాచీడి సత్యనారాయణగౌడ్ ఉన్నారు.

## అన్ని సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

జ్యోతినగర్, డిసెంబర్ 24: కనీస వేతనాల సలహా మండలిలో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా నాయకులు భిక్షపతి, రామాచారి పేర్కొన్నారు. మంగళవారం ఎన్టీపీసీలోని యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలి పునర్నిర్మాణంలో కేవలం ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ సంఘాలకు మాత్రమే కమిటీ సభ్యులుగా తీసుకోని, మిగతా కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం శోచనీయమన్నారు. ఇక్కడ లక్ష్మారెడ్డి, మల్లేశ్, భూమయ్య, అక్కాక శంకర్, సాంబయ్య, రవీందర్, సంపత్, చంద్రయ్య, లక్ష్మయ్య ఉన్నారు.

## షీ టీం సేవలపై అవగాహన

రామగిరి, డిసెంబర్ 24: రామగుండం సీపీ ఆదేశాల మేరకు సెంటినరీకాలనీలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం విద్యార్థినులకు షీ టీం సేవలపై సభ్యురాలు స్నేహలత అవగాహన కల్పించారు. విద్యార్థినులు వేధింపులకు గురయితే షీ టీం నంబర్‌కి (6303923700) ఫోన్‌చేసి తెలియజేయాలన్నారు. అలాగే ఆన్‌లైన్ మోసాలకు గురయితే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930కు సమాచారం ఇవ్వాలన్నారు. ఇక్కడ షీ టీం ఇన్‌చార్జి మల్లన్న, సభ్యుడు సురేశ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, టీచర్లు ఉన్నారు.

## మహాసభలకు ఆహ్వానం

రామగిరి, డిసెంబర్ 24: విజయవాడలో ఈనెల 28, 29 తేదీల్లో నిర్వహించే ప్రపంచ రచయితల మహాసభకు మంథని జేఎన్‌టీయూ కళాశాల సెక్యూరిటీ గార్డు, కవి, రచయిత బియ్యన తిరుపతి ముదిరాజ్‌కు ఆహ్వానం అందింది. ప్రముఖులు హాజరయ్యే ఈ మహాసభకు తిరుపతికి అవకాశం దక్కింది.

# మెరుగైన వైద్య సేవలందించాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- గోదావరిఖనిలో ప్రభుత్వ దవాఖాన పనుల పరిశీలన



దవాఖానలో పనులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేస్తున్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఫర్టిలైజర్‌సిటీ, జ్యోతినగర్, డిసెంబర్ 24: ప్రజలకు నాణ్యతతో కూడిన మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. గోదావరిఖని ప్రభుత్వ జనరల్ దవాఖానలో నిర్మిస్తున్న 350పడకల దవాఖాన పనులను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ దశలోని పనులను వేగవంతం చేయాలని, పది నెలల్లో పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. అలాగే దవాఖానలో జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ, డెంటల్, ఏఆర్‌టీ సెంటర్, న్యూబ్లాక్‌లను పరిశీలించారు. దవాఖానలో రోగులతో మాట్లాడి.. వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. టీఫా స్కానింగ్ సేవలను గర్భిణులు వినియోగించుకునేలా చూడాలన్నారు. అనంతరం రామగుండం తహసీల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా చేశారు. ఓటరు జాబితాలో వచ్చిన దరఖస్తుల స్థితిగతులు, ధరణి ధరఖస్తుల వివరాలను తెలుసుకొని పెండింగ్‌లో ఉండకుండా చూడాలన్నారు. ఇక్కడ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందుసింగ్, దవాఖాన ఆర్ఎంవో అప్పారావు, డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వర్ ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి: విప్



మేడారంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న విప్ లక్ష్మణ్ కుమార్

ధర్మారం, డిసెంబర్ 24: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మేడారం, ధర్మారంలో పర్యటించారు. మేడారం యాదవ వీధి నుంచి గోపాల్‌రావుపేట వరకు సీఎస్ఆర్ నిధులు ₹45లక్షలతో ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి మేడారంలో శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మారం మండల పరిషత్‌లో 150 మందికి ₹44.38లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు మేడారం గ్రామం ఎంపికైందని తెలిపారు. గ్రామసభ ద్వారా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కోటిలింగాల పుణ్యక్షేత్రాలను కలుపుతూ టూరిజం కారిడార్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరినట్లు వెల్లడించారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ రూప్లానాయక్, వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఉన్నారు.

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా చర్యలు

పెద్దపల్లి, డిసెంబర్24: విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నిర్దిష్ట చర్యలు చేపట్టామని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కంకటి మాధవరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే వేసవిలో విద్యుత్ డిమాండ్ అంచనా మేరకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో గరిష్ట డిమాండ్ ఉన్న సమయంలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డీటీఆర్)పై లోడ్ భారం ఎంత ఉందో టెస్టర్ రీడింగ్ తీసుకొని దానికి అనుగుణంగా కొత్తగా 160ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. లోడ్ ప్రకారం 74 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచుతున్నామని వెల్లడించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అందించేందుకు 33కేవీ ఇంటర్ లింకింగ్ లైన్ వ్యవస్థ పటిష్ట పరుస్తూ విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి అవసరమైన పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు.

## బేగంపేటలో కంటి వైద్య పరీక్షలు

రామగిరి, డిసెంబర్ 24: లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ, రేకుర్తి కంటి దవాఖాన కరీంనగర్ సంయుక్త ఆధ్వర్యంలో బేగంపేటలో కంటి పరీక్షలు నిర్వహించారు. లయన్ గుండ శ్రీనివాస్ ఏర్పాట్లు చేయగా, బేగంపేట పరిసర ప్రాంతాల నుంచి 90మంది పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు ప్రభాకర్, శరణ్యాలు కంటి పరీక్షలు చేసి, ఆపరేషన్ల కోసం 50మందిని కరీంనగర్‌లోని రేకుర్తి కంటి దవాఖానకు తీసుకెళ్లినట్లు క్లబ్ నిర్వాహకులు తెలిపారు.

## విక్టరీ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ

జ్యోతినగర్, డిసెంబర్ 24: రామగుండం విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ విద్యార్థులు ఆదివారం కాకినాడలో జరిగిన మూడో జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటా రు. అసోసియేషన్ నుంచి పాల్గొన్న పది మంది విద్యార్థులు పతకాలు సాధించడంపై వీఎస్‌కేఏఐ గ్రాండ్ మాస్టర్ ఆర్ మల్లికార్జున్‌గౌడ్, సీనియర్ కరాటే మాస్టర్ తగరపు శంకర్, కే కృష్ణ, ఒడ్డెపల్లి సురేశ్ హర్షం వ్యక్తం చేశారు. వారిలో కటాస్ విభాగంలో అభిజయ (ద్వితీయ), స్పారింగ్(కుమిటీ) విభాగంలో పీ లక్ష్మి, ఏ హర్ష, ఎస్ హర్షవర్ధన్ ప్రథమ స్థానం, కే సహస్ర, జీ సస్రేహిత్, కే సాత్విక ద్వితీయ స్థానం, పీ సుష్మ, ఎస్‌కె కైఫ్, బీ గౌతమ్, జీ శ్రీతేజ్‌రెడ్డి తృతీయ స్థానంలో నిలిచారు.

## జీపీ విభజన నిలిపివేయాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కమాన్‌పూర్, డిసెంబర్ 24: కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ విభజన ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వారు మాట్లాడారు. ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే కమాన్‌పూర్, ముల్కలపల్లి గ్రామ పంచాయతీల విభజనకు ఎలా చేపడుతారని ప్రశ్నించారు. గతంలో కమాన్‌పూర్ మండలాన్ని విభజించినప్పుడు చిన్న మండలంగా మార్చారని ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులు.. ఇప్పుడు కమాన్‌పూర్ జీపీ విభజనపై స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మండల కాంగ్రెస్ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు విభజన ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. లేదంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ శంకర్, నాయకులు బొమ్మగాని అనిల్‌గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు నీలం శ్రీనివాస్, తోట రాజ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## సేఫ్టీ జీఎంకు ఘన సన్మానం

గోదావరిఖని, డిసెంబర్ 24: సింగరేణి సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ ఆయన సతీమణి లక్ష్మిని రామగుండం రీజియన్ జనరల్ మేనేజర్ల సతీమణులు మంగళవారం స్థానిక ఇల్లందు క్లబ్‌లో సన్మానించారు. ఆర్జీ-1 జీఎంగా విధులు నిర్వహించి సేఫ్టీ జీఎంగా ఇక్కడికి రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, సేఫ్టీ జీఎం గుప్తా, క్వాలిటీ జీఎం బైద్య, జనరల్ మేనేజర్లు సుధాకర్, వెంకటయ్య, సూర్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్ఓటు జీఎం గోపాల్‌సింగ్, చిలుక శ్రీనివాస్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు ఉన్నారు.


నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Donthula RajiReddy S/o. Donthula Thakkareddy, H.No. 6-67/B, Anupuram, Vemulawada, Rajanna Sircilla Dist, my surname was changed to Dunthula Rajireddy, S/o. Dunthula Thakkareddy, my mother name Dunthula Mallamma Wife Name Dunthula Srimathi

NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189




కాల్వశ్రీరాంపూర్: మొదటి జీతాన్ని ఆలయ చైర్మన్ అందిస్తున్న మౌనిక, కకుటుంబ సభ్యులు

## మొదటి జీతం స్వామివార్లకే..

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్24: తనకు ప్రభుత్వ ఉద్యోగం వస్తే మొదటి జీతం వేములవాడ రాజన్న, మొట్లపల్లిలోని సీతారామ లక్ష్మీగణపతి సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయాలకు కానుకగా ఇస్తానని మొట్లపల్లికి చెందిన దొమ్మటి మౌనికకు మొక్కుకున్నది. ఈ క్రమంలో మౌనికకు పెద్దపల్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. మౌనిక తన మొదటి జీతాన్ని తీసుకుని మంగళవారం రూ.25వేలు వేములవాడ ఆలయంలో అందజేసింది. భర్త తిరుపతితో కలిసి మొట్లపల్లి దేవాలయానికి వచ్చి రూ.25వేల ఆలయ చైర్మన్ దొమ్మటి రవికి అందించగా, గ్రామస్తులు అభినందించారు. ఇక్కడ గాదర్ల వెంకటేశ్, తిరుపతి, దొమ్మటి భాస్కర్, రాజ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## భూమయ్య సేవలు మరువలేనివి



జూలపల్లి: కాచాపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దపల్లి టౌన్, డిసెంబర్24: తెలంగాణ తొలిదశ ఉద్యమంలో పాల్గొని జగిత్యాల జైత్ర యాత్రను విజయవంతం చేసిన ప్రగతిశీల ఉద్యమ నాయకుడు ఆకుల భూమయ్య అందించిన సేవలు మరువలేరని ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య పేర్కొన్నారు. కామ్రేడ్ ఆకుల భూమయ్య వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆయ న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ప్రజాఫ్రంట్ , విరసం జిల్లా నేతలు గాండ్ల మల్లేశం, బాలసాని రాజయ్య, ఎరుకల రాజయ్య, మల్లన్నన్న, రామిల్ల బాపు, పులిపాక రవీందర్, నారా వినోద్, బండి శంకర్, రాజు, సదానందం, ఉన్నారు.

జూలపల్లి, డిసెంబర్ 24: కాచాపూర్‌లో 'తెలంగాణ ప్రజా ఫ్రంట్' వ్యవస్థాపకుడు ఆకుల భూమయ్య వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. బస్టాండ్ చౌరస్తాలో భూమయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ధూళికట్ట పీఏసీఎస్ ఉడో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, మాజీ సర్పంచులు బంటు ఎల్లయ్య, అడప లక్ష్మణ్, ఆకుల రాజయ్య, నాయకులు జీవన్‌రాజు, కోల రాజమల్లు, సత్యనారాయణరెడ్డి, కనకయ్య, లచ్చయ్య, కన్నం ఓదెలు, తదితరులు ఉన్నారు.

# వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి



పెద్దపల్లి టౌన్: పాస్టర్లకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు



కోల్‌సిటీ: కేక్ కట్ చేస్తున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

పెద్దపల్లి టౌన్, డిసెంబర్24: నియోజకవర్గంలోని క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సూచించారు. మంగళవారం పట్టణంలోని డిసెంట్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ముందుస్తు క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి.. స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్యగౌడ్, ఏఎంసీ చైర్మన్లు మినుపాల ప్రకాశరావు, ఈర్ల స్వరూప, తహసీల్దార్ రాజుకుమార్, కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్, నూగిల్ల మల్లయ్య, సుభాష్‌రావు, పుష్పలత-శ్రీమాన్, మాజీ జడ్పీటీసీ సారయ్యగౌడ్, చర్చిల ఫాస్టర్లు కృపావరం, కీర్తికుమార్, లుకా, పల్లె శాంతి రాజ్, అశోక్, తదితరులు ఉన్నారు.

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 24: హన్మంతునిపేటలోని శ్రీ చైతన్య భారతి పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సామాజిక కార్యకర్త శాంతి రాజ్ ఆధ్వర్యంలో పాఠశాల హెచ్ఎం కేక్ కట్ చేసి, పంచిపెట్టారు. ఇక్కడ కరెస్పాండెంట్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు ఉన్నారు. అలాగే కాసులపల్లి ట్రినిటీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం అడప బాపురెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

ఇక్కడ పిసువార్త, డీ బాపు, రామస్వామి, అవినాష్, భూదేవి, సమ్మయ్య, గీతా మంగ, సౌందర్య, శాంత తదితరులు ఉన్నారు.

రామగిరి, డిసెంబర్ 24: కల్వచర్లలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు తెలుపు రంగు దుస్తులు ధరించి అలరించారు. నృత్యాల, శాంటాక్లాజ్ వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇక్కడ కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, హెచ్ఎం బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్, అనిల్‌కుమార్, రంజత్‌రెడ్డి ఉన్నారు.

కోల్‌సిటీ, డిసెంబర్ 24: గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఫంక్షన్‌హాల్‌లో క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఇక్కడ తహసీల్దార్ కుమారస్వామి, అధికారులు, కార్పొరేటర్లు, తదితరులు ఉన్నారు.

జ్యోతినగర్ (రామగుండం), డిసెంబర్ 24: తబితా ఆశ్రమంలో ముందస్తుగా మంగళవారం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడులు నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ రమేశ్ ముఖ్యఅతిథిగా హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి.. ఆశ్రమంలోని పిల్లకు నూతన వస్త్రాలు అందజేశారు. ఇక్కడ రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, సింగరేణి ఆర్జీ-1 డిప్యూటీ జీఎం డానియల్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్, ఏఐటీయూసీ, అనుబంధ సంఘాల నాయకులు వై లెనిన్, ఎంపగౌస్, రమేశ్‌కుమార్, నవీన్‌కుమార్, భరత్, సారంగపాణి, శ్రీనివాస్, నరేశ్ ఉన్నారు.

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 24: పెద్దపల్లి ట్రినిటీ ప్రైమరీ, సీబీఎస్ఈ స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి వేడుకలను ప్రారంభించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ప్రిన్సిపాల్స్ డీఎస్ కుమార్, సౌజన్య ఉన్నారు.

సుల్తానాబాద్, డిసెంబర్ 24: సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలిపేందుకే ముంద స్తు వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 24: గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్‌లో డిపో మేనేజర్ ఎం నాగభూషణం క్రిస్మస్ వేడుకలు చేపట్టారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి.. స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ డిపో అసిస్టెంట్ మేనేజర్ కే గీతాకృష్ణ, ఎంఎఫ్ సంధ్యారాణి, బస్‌స్టేషన్ మేనేజర్ పెంట శంకర్, ప్రయాణికులు ఉన్నారు



పెద్దపల్లి కమాన్: ట్రినిటీ ప్రైమరీ స్కూల్‌లో క్రిస్మస్ నాటిక ప్రదర్శన



సుల్తానాబాద్: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ

## అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి: ఎంపీ

పెద్దపల్లి టౌన్, డిసెంబర్24: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఏకవచనంతో వ్యాఖ్యానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ ఫొటోలతో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ని అవమానియడం హేయమైన చర్య అన్నారు. ఎప్పటి నుంచో అంబేడ్కర్‌పై బీజేపీ, ఆర్ఎస్ఎస్ సంఘాలకు వ్యతిరేకత ఉందన్నారు. దేశంలో దళితులపై దాడులు, హత్యలు జరుగుతున్న ఏనాడు మోదీ, అమిత్‌షా పట్టించుకోలేదని విమర్శించారు. జిల్లాలో మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) వర్ధంతిని కలెక్టరేట్ ప్రాంగణాల్లో జరుపకపోవడం చాలా బాధాకరమన్నారు. జిల్లా ప్రజలకు కాకా ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఇక్కడ ఏఎంసీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప, కాంగ్రెస్ నాయకులు సజాద్ బాయ్, రమేశ్‌గౌడ్, శ్రీధర్‌పటేల్, కీర్తి రాజయ్య, దళిత సంఘాల నాయకులు కనకరాజు, దశరథం, శాత్తురి రవి ఉన్నారు.

## స్వచ్ఛతా స్పెషల్ కాంపెయిన్



జీఎంకు బహుమతి అందజేస్తున్న అధికారి

రామగిరి, డిసెంబర్ 24: సింగరేణి సంస్థలో అన్ని ఏరియాల వ్యాప్తంగా సెప్టెంబర్ 16 నుంచి 30 వరకు, అక్టోబర్ 2 నుంచి 31 వరకు నిర్వహించిన స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 4.0లో భాగంగా ఆర్జీ-3 ఏరియా 5వ ఉత్తమ ఏరియాగా ఎంపికైంది. సోమవారం కొత్తగూడెంలో నిర్వహించిన సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో సీఎండీ బలరాం చేతుల మీదుగా ఆర్జీ-3 తరపున పర్యావరణ డీజీఎం రాజారెడ్డి, ఓసీపీ-1 పర్యావరణ అధికారి కిషన్ బహుమతి అందుకున్నారు. మంగళవారం జీఎం కార్యాలయంలో ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావుకు అందజేశారు. ఇందుకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి జీఎం అభినందనలు తెలిపారు.

## న్యాయవాదులకు సన్మానం

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 24: గోదావరిఖనికి చెందిన బీ శంతన్ కుమార్ గోదావరిఖని అదనపు జిల్లా న్యాయస్థానం, లేబర్, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కోర్టుకు అదనపు గవర్నమెంట్ ప్లీడర్‌గా, మున్సిఫ్ కోర్టు ఏజీపీగా టీ సౌజన్య నియామకంపై రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యేతోపాటు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ న్యావాదులను సన్మానించారు. ఇక్కడ గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టీ సతీశ్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, రామగుండం లీగల్‌సెల్ అధ్యక్షుడు కొప్పుల శంకర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పెండ్యాల మహేశ్ ఉన్నారు.

## సైక్లింగ్ పోటీలకు స్పందన



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

సుల్తానాబాద్, డిసెంబర్24: ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలకు విశేష స్పందన లభించింది. మంగళవారం సుల్తానాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 27నుంచి హైదరాబాద్‌లో జరుగనున్న 67వ తెలంగాణ స్థాయి సైక్లింగ్ రోడ్ రేస్‌లో పాల్గొంటారని తెలిపారు. పోటీలను జిల్లా ఎస్‌జీఎఫ్ క్రీడా సమాఖ్య కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ ప్రారంభించగా, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్, పీడీ శంకరయ్య పథకాలను అందజేశారు. ఇక్కడ పీడీ రమేశ్, జేఎల్ సునీల్, పీఈటీలు అజ్జు, అజయ్ తదితరులు ఉన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

జ్యోతినగర్, డిసెంబర్ 24: ఎన్టీపీసీ పట్టణ శివారు బీ పవర్‌హౌస్ గుట్ట వద్ద 150 పీట్ల ఎత్తి కలిగిన హనుమాన్ విగ్రహం ఏర్పాటుతో నిర్మించనున్న ఆలయ నిర్మాణ పనులకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దంపతులు మంగళవారం భూమి పూజ చేశారు. ఇక్కడ సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఎస్ఈ విజేందర్, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులు, పరిషత్ కార్యకర్తలు పైతరి రాజు, అయోధ్య రవి, తిరుపతి, సంపత్, శ్రీనివాస్ ఉన్నారు.

## వేతనాలు పెంచాలి

ధర్మారం, డిసెంబర్ 24: గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28, 29 తేదీల్లో టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నట్లు జిల్లా సీఐటీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవో రమేశ్‌కు జీపీ కార్మికుల సమ్మె గురించి వినపత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు ఆకుల రాజయ్య, నాయకులు రాజేశ్వరి, గాజుల వెంకటి, నర్సయ్య, మురళి, అనసూర్య, పుష్పలత, బడుగు వెంకటి ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే

యైటింక్లయిన్‌కాలనీ డిసెంబర్ 24: రామగిరి మండలం సుందిళ్లలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంథని డీఎల్‌పీవో కే సతీశ్ పరిశీలించారు. మంగళవారం ఆయన సుందిళ్లలో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ 50ఇండ్లకు తగ్గకుండా సర్వే చేసి, ఈ నెల 30లోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించి కార్యదర్శి బీ రమేశ్‌కు సూచించారు.

## బాధిత కుటుంబానికి సాయం

జ్యోతినగర్, డిసెంబర్ 24: ఎన్టీపీసీ పట్టణ పరిధి రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీలో షార్ట్‌సర్క్యూట్‌తో ఇంటి సామగ్రి దగ్ధమైంది. దీంతో బాధిత కుటుంబానికి మంగళవారం ఎన్టీపీసీ ఆర్యవైశ్య సంఘం నాయకుడు రావికంటి అంజయ్య కిరాణ సరుకులు అందజేశారు. అలాగే బాధిత కుటుంబ విద్యార్థికి స్థానిక జడ్పీ హైస్కూల్ టీచర్లు రమేశ్, రాజమౌళికి ఆర్థిక సాయం అందజేశారు. రెండు జతల స్కూల్ యూనిఫామ్ అందిస్తామని తెలిపారు.